**సామాన్య గమనికలు :**

i) ఈ ప్రశ్నతో కూడిన జవాబు పుస్తకములోనే జవాబు వ్రాయుటకు తగిన స్థలావకాశము ఇవ్వబడినది.

ii) ప్రతియొక్క ప్రశ్నకు జవాబుకోసం తగిన స్థలమునందు మాత్రమే జవాబులు తగినట్లు వ్రాయవలెను.

iii) జవాబులను పరిశుభ్రముగా వ్రాయుము.

iv) ప్రశ్న పత్రికయందు జతపరుచుము అన్న ప్రశ్నలో ఉపప్రశ్నలున్నవి. వాటితో సహా మొత్తం 63 ప్రశ్నలున్నవి.

v) పెన్సిల్‌తో జవాబులు వ్రాయరాదు. వ్రాసిన మార్కులు ఇవ్వబడవు.

---

**I.** ఈ క్రింది ప్రశ్నలకు నాల్గేసి జవాబులు ఇవ్వబడినవి. వాటిలో సరియగు జవాబును ఎన్నుకొని ఇచ్చిన స్థలములోనే జవాబును వ్రాయుము. **[15 x 1 = 15]**

1. నామవాచకమునకు బదులుగా వాడబడునవి ఏవి?

(ఎ) సర్వనామములు (బి) క్రియలు

(సి) అవ్యయములు (డి) విశేషణములు.

2. మామిడి – పదమును గణవిభజన చేసిన ఏగణమగును?

(ఎ) నగణము (బి) భగణము

(సి) మగణము (డి) సగణము

3. విద్య + ఆలయం = విద్యాలయం – ఏ సంధి అగును?

(ఎ) గుణ (బి) యణాదేశ

(సి) సవర్ణదీర్ఘ (డి) వృద్ధి

4. సంతోషం – పదమునకు వికృతి ఏది?

(ఎ) మోదం (బి) ఖేదం

(సి) సంతసం (డి) ఆనందం.

5. ఉత్తమ గ్రంథము – ఏ సమాసమగును?

(ఎ) ద్విగు (బి) రూపక

(సి) బహువ్రీహి (డి) కర్మధారయ

6. రామాయణమునందలి భాగములనేమందురు?

(ఎ) కాండములు (బి) పర్వములు

(సి) స్కందములు (డి) సర్గలు.

7. పట్టి – వలన – కంటె – ఏవిభక్తి ప్రత్యయములగును?

(ఎ) చతుర్థీ (బి) పంచమీ

(సి) షష్ఠీ (డి) సప్తమీ

8. ఈ + ముని = ఇమ్ముని – ఏ సంధి యగును?

(ఎ) అకార (బి) ఉకార

(సి) త్రిక (డి) ఇకార

9. ఖరశ్వానములు – ఏ సమాసమగును?

(ఎ) కర్మధారయ (బి) బహు వ్రీహి

(సి) రూపక (డి) ద్వంద్వ

10. లేఖ; జవాబు; ఒక దిక్కు – అను నానార్థమిచ్చు పదమేది?

(ఎ) ఉత్తరము (బి) తూర్పు

(సి) పడమర (డి) దక్షిణం

11. ముఖము – అను పదమునకు వికృతి ఏది?

(ఎ) మొగం (బి) ఆననము

(సి) వదనము (డి) వందనం

12. శార్దూల పద్యపాద గణములు ఏవి?

(ఎ) భరనభభరవ (బి) నజభజజజర

(సి) మసజసతతగ (డి) సభరనమయవ

13. సరళ పుస్తకమును బాగుగా చదువుచున్నది. ఇందుక్రియ ఏది?

(ఎ) సరళ (బి) పుస్తకమును

(సి) బాగుగా (డి) చదువుచున్నది.

14. సాకతము – అనగానేమి?

(ఎ) కథ (బి) దయ

(సి) గర్వము (డి) నీతి

15. ధరణి అనగానేమి?

(ఎ) బంగారు (బి) వెల

(సి) భూమి (డి) కథ

**II.** క్రింది ఖాళీలను తగు పదములతో పూరింపుము. **[5 x 1 = 5]**

16. స్త్రీలకు పురుషుల కంటె ___________________ మార్దవ మధికం.

17. మేం ఉండగా నీకెందుకీ ___________________.

18. చెరువుకు చేరువగా; చుట్టాలకు ___________________ గాను ఉండాలి.

19. భార్య బిడ్డల ___________________ పాశము.

20. అందాక లేదు ___________________ మనకు.

**III.** 21. క్రింది వాటిని జతపరుచుము. **[5 x 1 = 5]**

| | ఎ – భాగం | బి – భాగం | | జవాబులు |
|---|---|---|---|---|
| i) | ఐ – ఔ – లు | గుణములు | i) | |
| ii) | ఆ – ఈ – ఏ – లు | ఔపవిభక్తికములు | ii) | |
| iii) | ఇ – టి – తి – లు | యణ్ణులు | iii) | |
| iv) | ఏ – ఓ – అర్ – లు | వృద్ధులు | iv) | |
| v) | య – వ – ర – లు | త్రికములు | v) | |
| | | అచ్చులు | | |
| | | హల్లులు | | |
| | | సరళములు | | |

**IV.** క్రింది ప్రశ్నలకు ఒకే వాక్యమున జవాబులు వ్రాయుము. **[10 x 1 = 10]**

22. ప్రకాశం పంతులు గారి బిరుదమేది?

23. రాసే భాషకు ఏ భాష మూలం?

24. ఒక జాతి సంస్కృతికి అద్దం పట్టేవి ఏవి?

25. తెలుగు భాషలో మొదటి సినిమా ఏది?

26. అవధానమునకు ఆయువు పట్టు ఏది?

27. మాతృదేశం – గేయ రచయిత ఎవరు?

28. కాలుజారి ఎవరు పడిపోయారు?

29. కవితకు ఎక్కడ పెళ్ళి పందిళ్ళు వేశారు?

30. శరణాగత రక్షణ ఎవరి ధర్మము?

31. యుగములు ఎన్ని? అవి ఏవి?

V. క్రింది ప్రశ్నలకు మూడు లేక నాలుగు వాక్యాలలో జవాబులు వ్రాయుము. **[15 x 2 = 30]**

32. లక్ష్మీబాయి అసలు పేరేమిటి? ఆపేరెలా మారింది?

33. జోగయ్య మామ కుమారులు ఎవరు? వారు ఏం చేసేవారు?

34. శైలీకరణం అంటే ఏమిటి?

35. మంచి రైతు లక్షణాలు ఏమిటి?

36. దినపత్రికలు అనగానేమి? ఉదహరింపుము.

37. భరతుడికి చెప్పాల్సిన మూడు వార్తలేవి?

38. సమస్యా పూరణం అనగానేమి? ఉదహరింపుము.

39. గసగసాలకు మరోపేరేమి? ఇవి ఎందుకు వాడుతారు?

40. మాతృదేశం ముందు దేనికి జంకం?

41. గంటల ధ్వనిలో ఏమని వినిపించింది?

42. రాయప్రోలు సుబ్బారావు రచనలు ఏవి?

43. పండితుడు ఎలాంటి వాడు?

44. సుభద్ర ఎవరు? ఆమె అర్జుని గురించి ఏమని అడిగింది?

45. నిగమశర్మ అక్క తమ్ముడికి ఎలా సేవ చేసింది?

46. కలియుగంలో రాజులెలా ప్రవర్తింతురు?

**VI.** క్రింది సందర్భములు వివరింపుము. **[6 x 3 = 18]**

47. 'ఏలపోయెదు, నిలు నిలు బాల'

48. తెలిసి కొంటిని నాకేమియు తెలియదంచు

49. కుల ధ్వంసంబు నీకర్థ మే?

50. నేను నీ కన్యుడనా? నాకింత చెప్పవలయునా?

51. రోగాలు మనుష్యులకు రాక మానులకు వస్తాయా?

52. నేనేమి చేసి ఆయనను నమ్మించగలను?

**VII.** క్రింది కవులయందు ఇద్దరిని మాత్రమే దేశ, కాల, గ్రంథ; బిరుదాదులను వివరింపుము. **[2 x 3 = 6]**

1) చిన్నయసూరి.
2) జంధ్యాల పాపయ్యశాస్త్రి
3) తెనాలి రామకృష్ణుడు.

**VIII.** 55. క్రింది పద్య పాదమును గణ విభజన చేసి, యతిని గుర్తించి ఏ పద్యపాదమో తెలుపుము. **[3]**

వారి గుణం బెపట్టి చెడు వర్తన వాటిలు మాధురీ జలో

56. క్రింది వాక్యము నందలి అలంకారమును వివరింపుము. [3]

నృపతి హీనులైన ప్రజలు కాపరులు లేని గోవులవలె విలయమును పొందుదురు.

57. క్రింది పద్యమును పాదభంగము లేక వ్రాయుము. [4]

నీరము తప్త _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ గొల్చు వారికిన్.

58. క్రింది పద్యభావమును వ్రాయుము. [4]

శివ రాజంతట మేల్ముసుంగు దెరలో స్నిగ్ధాంబుదచ్ఛాయలో
నవ సౌధామిని బోలు నాయవన కాంతా రత్నమున్ భక్తిగా
రవముల్ వాఱగ జూచి పల్కె "వనితా రత్నంబులే భవ్యహైం
దవ భూజంగమ పుణ్యదేవతలు" మాతా! తప్పు సైరింపుమీ!

**IX.** క్రింది ప్రశ్నలకు 10 లేక 12 వాక్యాలలో జవాబులు వ్రాయుము. **[3 x 4 = 12]**

59. ప్రకాశం పంతుల గారి బాల్యం – విద్యాభ్యాసం గురించి వ్రాయుము.

60. ఉపాయంలో అపాయం దాగి ఉంటుంది. అను నీతి కథను వ్రాయుము.

61. శ్రీరాముడు విభీషణుని ఆదరించిన కథను వ్రాయుము.

**X.** 62. మీ పాఠశాల యందు జరిగిన ఉపాధ్యాయుల దినోత్సవం గురించి వివరించుచూ నీ మిత్రునకు ఒక లేఖను వ్రాయుము. **[5]**

63. క్రింది వ్యాసము నందు ఒక దానిని మాత్రమే వివరించి వ్రాయుము. [5]

1) కుటీర పరిశ్రమలు – లాభములు.

2) దూరదర్శనము – లాభములు.

3) విద్యార్థులు – క్రమశిక్షణ.